## మూడు గంటల కరెంటుతో ఎకరం కూడా పారదు



వర్ధన్నపేట: కాంగ్రెస్ వ్యవసాయానికి మూడు కరెంటు గంటలే ఇస్తే ఎకరం కూడా పారదు. బీఆర్ఎస్ ప్రభుత్వం 24గంటల కరెంటు ఇస్తున్నందున నాకున్న ఆరు ఎకరాలు పండించుకుంటాన. గతంలో 5గంటలు మాత్రమే ఇవ్వడం వల్ల పంటలు పండక తీవ్రంగా నష్టపోయాం. అప్పులపాలై ఇబ్బందులకు గురైనం. కేసీఆర్ పాలనలో సాగు నీటి వసతి పెరిగి, 24గంటలు ఉచితంగా కరెంట్ ఇస్తుండడంతో రెండు పంటలు పండించుకుంటానం. కాంగ్రెస్‌ను రైతులు ఏమాత్రం నమ్మరు. రైతులం ఇప్పుడిప్పుడే బాగుపడతానం. కాంగ్రెస్ వస్తే రైతుల పరిస్థితి ఆగమైతది. రైతులు ఎవ్వలు కూడా కాంగ్రెస్‌కు ఓటు ఎయ్యరు. సీఎం కేసీఆర్ సారే రావాలని కోరుకుంటాండ్లు.

*- తన్నె ఎల్లస్వామి, రైతు, వర్ధన్నపేట*

## ధరణి తీసేస్తే రైతు ఆగమైతడు



వర్ధన్నపేట: తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ తెచ్చిన తర్వాత చాలా సమస్యలు తొలిగాయి. భూమ్మీద హక్కులు పూర్తిగా వచ్చాయి. గతంలో ఒకరి పేరు మీది భూమి మరొకరికి అయి మస్తు గోసపడ్డం. నాడు పట్వారికి పైసలిస్తెనే పహానీ చేతికచ్చేది. రికార్డుల భూములు కూడా వాళ్ల ఇష్టమచ్చినట్టు మార్చేటోళ్లు. భూములు అమ్మినా, కొన్నా పేర్లు మార్వాల్నంటే ఏండ్లు పట్టేది. కానీ సీఎం కేసీఆర్ సార్ ధరణి తెచ్చినంక ఏ చిక్కూ లేకుంటైంది. అమ్మినా, కొన్నా ఎంబడే పేర్లు మారుతానయ్. కానీ కాంగ్రెసోళ్లు ధరణిని తీసేస్తమని, పట్వారీ వ్యవస్థ తెస్తామని చెప్తున్నరు. వాళ్లకు అధికారం ఇచ్చి గోస పడుడెందుకు?. రైతులెవ్వరు సుత కాంగ్రెస్‌ను అస్సలే నమ్మరు.

*- కందుగుల నర్సయ్య, రైతు, వర్ధన్నపేట*



## ఈవీఎంల మొదటి దశ తనిఖీ

కాశీబుగ్గ, నవంబర్ 20: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధి గోదాంలలో భద్రపరిచిన ఈవీఎంలను సోమవారం మొదటి దశ తనిఖీలను వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ ప్రావీణ్య పరిశీలించారు. పలు రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాకు అదనంగా వచ్చిన 300 ఈవీఎంలను (ఎఫ్ఎల్సీ) మొదటి విడుతగా పరిశీలించారు వరంగల్ తూర్పు, నర్సంపేట నియోజకవర్గాలకు రెండో బ్యాలెట్ యూనిట్లు అవసరం ఉన్న దృష్ట్యా ఈసీఐఎల్ ఇంజినీర్ల ద్వారా 10శాతం ఈవీఎంల మాక్‌పోల్ నిర్వహించారు. ఈవీఎంల ఫస్ట్ లెవెల్ చెకింగ్‌లో ఈవీఎంలకు సంబంధించిన ఓటింగ్ యంత్రాల అనుసంధానం ద్వారా పనితీరు పరిశీలించారు ఆర్డీఓ వాసుచంద్ర, ఏఆర్ఓలు, ఉప తహసీల్దార్ హనీఫ్ పాల్గొన్నారు.



ఈవీఎంల తనిఖీలను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి ప్రావీణ్య

## 'అరూరి'కి పీపుల్స్ మూమెంట్ ఆఫ్ ఇండియా మద్దతు

కాశీబుగ్గ, నవంబర్ 20: వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్‌కు పీపుల్స్ మూమెంట్ ఆఫ్ ఇండియా జాతీయ కమిటీ సంపూర్ణ మద్దతు తెలిపింది. ఈమేరకు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఇసంపెల్లి వేణు తెలిపారు. సోమవారం 3వ డివిజన్ కొత్తపేటలో ప్రజా ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు ఇసంపెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విదంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. బొచ్చు రాజు, ఇసంపెల్లి సుదర్శన్, కొండ కుమారస్వామి, బల్లాన్ని ప్రతాపరెడ్డి, చిలువేరు రత్నం, ఇసంపెల్లి బాబురావు, సదిరం కుమారస్వామి, రాయపురి సుధాకర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఈసంపెల్లి వేణు

## పర్వతగిరిలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

పర్వతగిరి, నవంబర్ 20: బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గెలుపు కోసం మండల కేంద్రంలో సోమవారం పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మ్యానిఫెస్టోలోని పథకాలను తెలియజేశారు. మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు, సర్పంచ్ చింతపట్ల మాలతీ సోమేశ్వర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, జూలపెల్లి దేవేందర్‌రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్‌గౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షులు మేరుగు వేంకటేశ్వర్లు, దేవా కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.



ఇంటింటా ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్

# ఆలోచించి ఓటు వేయండి

- అభివృద్ధా.. ఆగం చేసేటోళ్లు కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలి
- సంక్షేమం పాలన సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం
- మళ్లీ ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..
- ఎమ్మెల్యే అరూరి రమేశ్
- హసన్‌పర్తి మండలంలో విస్తృత ప్రచారం

హసన్‌పర్తి, నవంబర్ 20: అభివృద్ధి కావాలా? అణచివేసే వ్యక్తి కావాలా? అని వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ అన్నారు. మండలంలోని సీతానాగారం, నాగారం, సూదన్‌పల్లి, పెంబర్తి, గంటూర్‌పల్లి, సీతంపేట, అనంతసాగర్, మడిపల్లి, జయగిరి గ్రామాల్లో అరూరి మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం మహిళలు, పార్టీ శ్రేణులు కోలాటాలు, డప్పుచప్పుళ్లు, బతుకమ్మలు, మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌కౌంటర్ల పేరుతో అమాయక ప్రజలకు కాల్చి చంపి, డబ్బులు పెట్టి కాంగ్రెస్ ఎమ్మెల్యే సీటును కొనుక్కొని, ఇప్పుడు ప్రజల వద్దకు వస్తున్న వారు కావాలా? నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన వారు కావాలా? ప్రజలు ఆలోచించాలని కోరారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కరెంట్ మూడు గంటలే వస్తుందని చెప్పారు. మూడోసారి సీఎం కేసీఆర్‌ను గెలిపిస్తే మరిన్ని సంక్షేమ ఫలాలు అందుతాయని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎన్నికల తర్వాత తెల్లరేషన్ కార్డుకు సన్నబియ్యం, రూ.400కే గ్యాస్ సిలిండర్‌తోపాటు గృహలక్ష్మి, బీసీబంధు, దళిత బంధును అర్హులందరికీ దశలవారీగా అందజేయనున్నట్లు చెప్పారు. రైతు సమితి జిల్లా కోఆర్డినేటర్ లలితాయాదవ్, రైతు రుణవిమోచన చైర్మన్ నాగుర్ల వెంకన్న, ఎంపీపీ సునీత, వైస్ ఎంపీపీ బండా రత్నాకర్‌రెడ్డి, జడ్పీటీసీ సునీత, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెసరు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సుభాశ్ గౌడ్, సర్పంచ్‌లు బొల్లవేణి రాణీరాజు, అమితాజీవన్‌రెడ్డి, జనగాం శరత్‌కుమార్, పెద్ది తిరుపతమ్మ మల్లారెడ్డి, ఐలయ్య, అరుణ్, ఎంపీటీసీ పల్లె విజయా చంద్రకుమార్, ఇంద్రయ్య, దీపిక, సుమతి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పంజాల కుమారస్వామి, కొయ్యడ గోపికృష్ణ, తంగళ్లపెల్లి సురేశ్, బుర్ర రాజు రవి, సమ్మయ్య, యూత్ అధ్యక్షుడు భగవాన్‌రెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు పోగుల రాజకొమురయ్య, ఉపాధ్యక్షుడు భిక్షపతి, ఉప సర్పంచ్ రంజిత్ , రమేశ్ రవి, కరుణాకర్‌రెడ్డి, రాజ్‌కుమార్, రంజిత్, సాగర్, శ్రీను, పరమేశ్వర్, రాజు పాల్గొన్నారు.



ఆత్మీయంగా పలకరించిన అరూరి రమేశ్‌ను ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు



సీతంపేటలో అరూరిని గజమాలతో సత్కరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## మద్యం మత్తులో బీఆర్ఎస్ ప్రచార రథంపై దాడి

హసన్‌పర్తి, నవంబర్ 20: బీఆర్ఎస్ ప్రచార రథాన్ని ఇద్దరు యువకులు మద్యం మత్తులో ధ్వంసం చేసిన ఘటన సోమవారం అనంతసాగర్‌లో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ సోమవారం మండలంలోని అనంతసాగర్‌లో ప్రచారం చేస్తుండగా ప్రచార రథం గ్రామంలో తిరుగుతున్నది. రథం వెనుక ఇదే గ్రామానికి చెందిన బండ కార్తీక్‌రెడ్డి, తంగళ్లపెల్లి నవీన్ బైక్‌పై వచ్చారు. మద్యం మత్తులో వీరు హారన్ కొట్టినా సైడు ఇవ్వలేదని రథం డ్రైవర్‌తో వాదనకు దిగారు. కంకరరాళ్లతో అద్దాలను ధ్వంసం చేశారు. పోలీసులు వారిద్దరిని అదుపులోకి తీసుకున్నారు. గ్రామంలో ఉద్రిక్తత నెలకొనడంతో కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజ్ పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్, సీఐలు, ఎస్సైలు పకడ్బందీ చర్యలు చేపట్టారు.



## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

కాశీబుగ్గ, నవంబర్ 20: నగరంలోని 14వ డివిజన్ ఎనుమాములకు చెందిన పలువురు 14వ డివిజన్ ఇన్‌చార్జి కొమ్మల బాబు ఆధ్వర్యంలో ఆరపల్లి ప్రవీణ్‌తో సహా వంద మంది సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేశ్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దని అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. తాను విలీన గ్రామాలపై ప్రత్యేక దృష్టిపెట్టి అన్ని విధాలుగా అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. గంధం గోవిందు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### 200 మంది..

నయీంనగర్: ఇతర పార్టీల నుంచి దాదాపు 200 మంది ఎమ్మెల్యే అరూరి రమేశ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. బొల్ల మహేశ్, బొల్ల నవీన్, హరీశ్, రాజ్‌కుమార్, రత్నాకర్, ప్రశాంత్, రాజు, అరవింద్, ప్రవీణ్, రాకేశ్, దిలీప్, రాంబాబు, నిథిన్, రమేశ్, అభిలాష్ పాల్గొన్నారు.



కాశీబుగ్గ: ఆరెపల్లి ప్రవీణ్‌కు గులాబీ కండువా కప్పుతున్న అరూరి రమేశ్



నయీంనగర్: గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అరూరి